# <u>పత్రికా ప్రకటన</u>

**తేది.05.03.2018.**

## <u>బస్సులలో మరియు రద్దీగా ఉన్న ప్రదేశాలలో దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు నిందితుల అరెస్ట్</u>

***వారి వద్ద నుండి సుమారు రూ. 3 లక్షల 50 విలువ చేసే చోరీ సొత్తు స్వాధీనం***

నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాలపై విజయవాడ నగరంలో వివిధ నేరాల నియంత్రణ మరియు నేరస్థుల కథలికలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసిన సిసిఎస్ పోలీసులు ది.05.03.2018వ తేది విజయవాడ, భవానీపురం, కుమ్మరిపాలెం సెంటర్ వద్ద అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఒక వ్యక్తిని మరియు ఇద్దరు మహిళలను గమనించిన సిసిఎస్ పోలీసు వారు అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది. విచారణలో నిందితులు బస్సులలో మరియు రద్దీప్రదేశాలలో బ్యాగ్‌లలోని బంగారం మరియు నగదును దొంగిలించినట్లు వెల్లడి కావడంతో మరియు ఇద్దరు ఆడవారు అతను దొంగలించిన బంగారు నగలు (చోరీసొత్తు)ను వారి వద్ద వుంచుకొని నందుకు గాను ముగ్గురిని అరెస్ట్ చేసి వారి వద్ద రూ.3 లక్షల 50 వేలు విలువ కలిగిన బంగారు చోరీ సొత్తును స్వాధీనం చేసుకోవడం జరిగింది

<u>నిందితుల వివరాలు:</u>

**1) విజయవాడ, భవానీపురం కుమ్మరి పాలెకు చెందిన కచ్చెటి రాఘవేంద్రకుమార స్వామి(25)**
**2) గుంటూరు జిల్లా పాత గుంటూరుకు చెందిన పిట్టల పార్వతి (45)**
**3) గుంటూరు జిల్లా పాత గుంటూరుకు చెందిన పిట్టల రేణుక (27)**

విచారణలో... పై నిందితులలో రాఘవేంద్రకుమార్ అసలు సొంత ఊరు కర్నాటక, భళ్ళారి జిల్లా తన తల్లి దండ్రులు చనిపోయిన తరువాత తన అన్నతో పడక గుంటూరు వచ్చి వంటపనిచేస్తూ పాత గుంటూరులో పిట్టల రేణుకతో పరిచయం ఏర్పరుచుకుని ఆరు నెలల క్రితము విజయవాడ వచ్చి రేణుక మరియు తన తల్లి అయిన పిట్టల పార్వతితో కలని భవానీపురం కుమ్మరి పాలెం దగ్గర ఉంటూ హోటళ్ళలో వంటపనికి వెళ్ళుతూ చెడు వ్యసనాలకు అలవాటు పడి పనులు లేని సమయంలో స్నానాలఘాట్‌లు, బస్‌స్టాండ్ మరియు రద్దీగా ఉన్న ప్రదేశములలో మహిళల బ్యాగ్‌లలోని బంగారు వస్తువులను దొంగతనాలకు పాల్పడటం జరిగింది.

ఈ క్రమంలో నిందితుడు రాఘవేంద్రకుమార స్వామి గవర్నర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో-1, మాచవరం పోలీస్‌స్టేషన్ పరిధిలో-2, కృష్ణలంక పోలీస్‌స్టేషన్ పరిధిలో-2, వన్ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో పరిధిలో-1 వాటితోపాటు రాఘవేంద్రకుమారస్వామి భవానీపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో-1, నేరం చేయడం జరిగింది.

ఈ క్రమంలో ఆయా పోలీస్‌స్టేషన్ పరిధిలో బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేసి దర్యాప్తు నిమిత్తం సి.సి.ఎస్ పోలీసు వారికి పంపగా సి.సి.ఎస్ పోలీసు వారు నిందితులను గుర్తించడమైనది.

ఈ నేపథ్యంలో ది.5.03.18న విజయవాడ, భవానీపురం, కుమ్మరిపాలెం సెంటర్ వద్ద అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఒక వ్యక్తిని మరియు ఇద్దరు మహిళలను గుర్తించి అరెస్ట్ చేసి, వారు దొంగిలించిన రూ.3 లక్షల 50 వేలు విలువ చేసే బంగారపు సొత్తును వారివద్ద నుండి స్వాధీనం చేసుకోవడం జరిగింది.

--xx--